మన మీ..
వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం
26 అక్టోబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# మన ఓటే మన గొంతుక

# చట్టసభల్లోవినిపిద్దాం ఉద్యమకారుల గళం.

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమకారుల ప్రాతినిధ్యమే లక్ష్యం.
- సత్తుపల్లిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సమావేశం.. పోస్టర్ ఆవిష్కరణ.

**సత్తుపల్లి అక్టోబర్ 25 మీ వార్త ఆర్ సి:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన ఉద్యమకారులకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన 'మన ఓటు--మన గొంతుక' కార్యక్రమానికి సత్తుపల్లిలో శ్రీకారం చుట్టారు.ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఎల్.ఎస్.రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు గుంట్రు రామకృష్ణారావు, కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు



అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ రింగ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద 'మన ఓటు--మన గొంతుక' పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**పోరాడింది మేము.. పదవులు పొందింది మరొకరా?**

అనంతరం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేశారని, పోరాటాల క్రమంలో ఆర్థికంగా, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారుల పోరాట ఫలితంగా రాజకీయ నాయకులు పదవులు పొందినా, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు మాత్రం తగిన గుర్తింపు, అవకాశాలు దక్కలేదని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఉద్యమకారులకు రాజకీయంగా, ఆర్థికంగా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన పాలకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇక ఎదురుచూపులు వద్దు. మన ప్రాతినిధ్యం మనమే సాధించుకుందాం.

# రోటవేటర్ల..కుంభకోణం.



నాసిరకం యంత్రాలతో మోసం చేశారంటున్న రైతులు.

న్యాయం చేయాలంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం.

నాసిరకం కంపెనీతో వ్యవసాయ అధికారులు కుమ్మక్కయ్యారంటూ అనుమానాలు వ్యక్తం.

నాణ్యమైన యంత్రాలను అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్.



**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతులకు సబ్సిడీ రూపంలో ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందిస్తుంటే నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తూ రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులే నాసిరకం కంపెనీలతో చేతులు కలిపి రైతులకి నాసిరకం యంత్రాలను అంటగట్టారని రైతులు గగ్గోలు పెడుతున్న ఘటన వైరా, కొనిజర్ల మండలాల్లో నెలకొంది. రైతులు చెప్పిన వివరాల ప్రకారం ప్రభుత్వం ఎస్ఎంఏఎం పథకం ద్వారా రోటవేటర్లను ఇచ్చారని తెలిపారు. అందుకు ఒక్కొక్క రైతు 65వేలు నుంచి 75 వేల వరకు డిపాజిట్ చేశామని అన్నారు. యారో ఫామ్స్ కంపెనీ వారితో వేరే రాష్ట్రాల నుండి నాసిరకం యంత్రాలను తెప్పించి టిడిపి ఆఫీస్ పక్కన దిగుమతి చేసి రైతులను పిలిపించారన్నారు. ఆ యంత్రాలకు కంపెనీ లేబుల్ కానీ సరైన రంగు కానీ లేకుండా నాసిరకంగా ఉండడంతో రైతులు ఆందోళనకి దిగడంతో అధికారులు వెనక్కి తగ్గి మరల వాటికే కొత్త రంగులు వేయించి యారో ఫామ్స్ లేబుల్ అంటించిన యంత్రాలను తీసుకొచ్చి వీటిని తీసుకోకపోతే మీ డీడీలు వెనక్కి రావని, ఆ స్థానంలో వేరే వాళ్ళకి వచ్చిన రోటవేటర్ లను ఇస్తామని చెప్పి రైతులను భయాందోళనకు గురి చేస్తూ బలవంతంగా అంటగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన కొద్ది రోజులకే బ్లేడ్లు విరగడం, రంగు పోవడం, ఆయిల్ సీల్స్ వంటి సమస్యలతో రోటవేటర్లను మూలన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల సమస్యను వ్యవసాయ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ముఖ్య కార్యదర్శి వ్యవసాయ శాఖ తెలంగాణ వారికి, ప్రిన్సిపల్ సెక్రెటరీకి సెక్రెటరీయేట్ లో వ్యవసాయ శాఖ మంత్రి పేషీ నందు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ఫలితాలు రాలేదని వాపోయారు. ఎవరైతే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారో వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రస్తుతం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రైతులకు ఇవ్వనున్న వ్యవసాయ యంత్రాలను కూడా నాసిరకమైనవి అందించే అవకాశాలు ఉన్నాయని కావున ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంత



జరుగుతున్న మండల స్థాయి ఉద్యోగులు కానీ, జిల్లా స్థాయి అధికారులు కానీ స్పందించకపోవడం వెనక రాష్ట్రస్థాయి అధికారులు ఈ కుంభకోణానికి అండగా ఉన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో నాసిరకం యంత్రాల కంపెనీతో కుమ్మక్కయ్యారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అసలు రైతులకు ఇచ్చిన యారో ఫామ్స్ రోటవేటర్ ఖరీదు ఎంత? రైతులకు వచ్చే సబ్సిడీ ఎంత? రైతులు డిపాజిట్ చేసిన సొమ్ము ఎంత? వంటి లెక్కలు తేలిస్తే రోటవేటర్ల కుంభకోణం వెలుగులోకి వస్తుందని దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలని రైతులు కోరుతున్నారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన యంత్రాలను అందించి ఆదుకోవాలని అన్నారు. వైరా కొనిజర్ల మండలంలో దాదాపు 25 నుంచి 30 మంది లబ్ధిదారులు ఉన్నట్టు తెలిపారు. ఉన్నత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో, రైతులకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాల్సిందే..

# రాజుపేట కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.

**భద్రాచలం అక్టోబర్ 26 మన మీ వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజుపేట కాలనీలో ఆదివారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు, నంబర్ ప్లేట్లు లేని 8 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 150 కేసులు నమోదు చేసి రూ.36,390 జరిమానా విధించారు. కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ అరుణ్ కుమార్ కాలనీవాసులతో మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సేవించే వారిని గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కాలనీలలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని




సూచించారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, యూపీఐ పిన్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు




పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, వెంకటప్పయ్య, పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సంత బహిరంగ వేలం.



**కారేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన సంత వేలం నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఆదివారం తెలిపారు. కారేపల్లి లో మాట్లాడుతూ వేలంలో పాల్గొనేవారు ప్రాథమిక ధరావతు సొమ్ముగా రూ.50 వేల డీడీను నవంబర్ 3వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుంది. నవంబర్ 5వ తేదీన ఆలయ పరిసరాల్లో వేలంపాట నిర్వహిస్తారన్నారు. సంత నిర్వహణ కాలపరిమితి ఒక సంవత్సరం అని, దేవస్థాన నిబంధనలకు లోబడి నిర్వహణ చేపట్టాలని పేర్కొన్నారు.

## అంతర్జాతీయ వ్యవసాయ సదస్సు లో తీర్థాల చిదంబర రావు.




**కామేపల్లి, అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**




కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన కామేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబర రావు అంతర్జాతీయ వ్యవసాయ సదస్సుకు రైతు ప్రతినిధిగా హాజరయ్యారు. గోవాలో జరిగిన 9వ,అంతర్జాతీయ సదస్సు (పీజీపీర్ ) కు రైతు ప్రతినిధిగా హాజరు కావడం జరిగింది.అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహించే అవకాశం ముచ్చర్ల వాసికి దక్కడం హర్షనీయమని కామేపల్లి మండల రైతులు, గ్రామస్తులు,ప్రజా ప్రతినిధు లు,అధికారులు, ఉద్యోగు లు ఆదివారం పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మకమైన గౌరవం, అరుదైన అవకాశం ప్రపంచ స్థాయి వ్యవసాయ సదస్సు కు తీర్థాల చిదంబర రావు హాజరు కావడం గర్వకార ణం అన్నారు.రైతుగా విశేష అనుభవం,రాజకీయ రంగం లో నాయకుడిగా ప్రజలకు సేవ చేసే తత్వం,సామాజిక సేవకుడిగా సమాజం పట్ల బాధ్యత ఈ అనుభవాలన్నీ ఆయనకు ఈ గొప్ప అవకా శాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాయి.ఈనెల 23, 24, 25 తేదీలలో గోవాలో జరిగిన అంతర్జాతీ య సదస్సులో పాల్గొనడం ద్వారా ముచ్చర్ల గ్రామానికి, ఖమ్మం జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి ఆయన గుర్తింపు తీసుకువచ్చారన్నారు.

## ఐటీడీఏ గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి.

- ఐటిడిఏ పిఓ బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట.

**భద్రాచలం అక్టోబర్ 25 మీ వార్త:**



తేదీ 26 అక్టోబర్ 26 సోమవారం నాడు భద్రాచలం ఐ టి డి ఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదివారం నాడు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని వారు తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరాలలో తప్పకుండా హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా మారినరహదారి మార్గం.

- అడుగడుగునా గుంటలు- ఆదమరిస్తే ఆసుపత్రి పాలే నరకయాతన అనుభవిస్తున్న వాహనదారులు.

**కారేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**





ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారిన సంబంధిత శాఖల అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్న తీరుకు నిదర్శనం ఎన్నో సంవత్సరాలుగా రహదారి మార్గం కు మరమ్మతులు చేపట్టకపోవడంతో కంకర లేచిపోయి నేడు ప్రమాదకరంగా మారి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు ఇది ఏజెన్సీ ప్రాంతాల రహదారి దుస్థితికి నిదర్శనం వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం చీమలపాడు రేలకాయలపల్లి గ్రామాల మధ్య బీటీ రహదారి మార్గం అద్వాన్నంగా మారింది. 30 కోట్ల రూపాయల వ్యయంతో తవిసబోడు గ్రామం వద్ద ఏర్పాటుచేసిన ఏకలవ్య పాఠశాలకు వెళ్లాలంటే అడుగడుగున అగచాట్లు పడాల్సిందే. వివిధ ప్రాంతాల నుంచి ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం తల్లిదండ్రులు రావాలన్న తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. రహదారి నిర్మాణం సంవత్సరాల క్రితం పూర్తిచేసిన ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడం విస్మయం కలిగిస్తుంది. నూతన వాహనదారులు ఎవరైనా ఈ మార్గం గుండా వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఆదమరిస్తే ఆసుపత్రుల పాలు కావాల్సిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి మార్గానికి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర్రావు ద్వితీయ వర్ధంతిసందర్భంగా రక్తదానం.

- అమరుల ఆశయాలు కొనసాగించడంలో ముందు వరుసలో ఉంటాం.
- తెలంగాణ ఉద్యమ నేత తమ్మిశెట్టి అశోక్ ఆధ్వర్యంలో రక్తదానం.
- పురుషోత్తం, బత్తిని రాజశేఖర్, దళితోద్యమ నేతలు.

**కొత్తగూడెం అక్టోబర్ 24 మీ వార్త ఆర్ సి:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావం నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం మండల పరిధిలో గల రామవరం ప్రాంతం నందు మలి తెలంగాణ ఉద్యమకారుడిగా పోరాటాలు సాగించిన మోరే భాస్కరరావు అమరుడి ఆశయ సాధన కోసం పరితపిస్తామన్నారు తెలంగాణ ఉద్యమ నేత తమ్మిశెట్టి అశోక్ అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సాగిన శిబిరాలలో భాగంగా వంద రోజులు పైగా రామవరం లో దీక్షా శిబిరాన్ని నడిపిస్తూ సబ్బండవర్గాలను సమీకరిస్తూ ఉద్యమానికి ఊతమిస్తూ అనేక నిరసనలు హర్తాల్, బందులు, రాస్తారోకోలు పాటింప చేస్తూ జీవితం అనుభవించిన గొప్ప మానవతావాది మోరే భాస్కర్ రావు అంటూ తమ్మిశెట్టి అశోక్ అభివర్ణించారు. నాటీ తెలంగాణ ఉద్యమకారుడు మోరే భాస్కర రావు, కేసీఆర్ ఇచ్చిన పిలుపును అనుసరించి అనేక పోరాటాలలో భాగస్వామి అయినా మోరే భాస్కర్ రావు ఆశయం నెరవేరినప్పటికీ ఇంకా అభివృద్ధి చెందిన తెలంగాణను చూడాలనుకునే క్రమంలో అనారోగ్యానికి గురై అసువులు బాసిన అమరుడి ఆశయాలు దళిత ఉద్యమ నేతలుగా మేము కొనసాగిస్తామంటూఈ సందర్భంగా రక్త దానం చేసిన యువ దళిత నేతలు పురుషోత్తం, బత్తిని రాజశేఖర్, రక్తదానం చేసి ఘన నివాళి అర్పించడం జరిగినది.





# పన్నెండు వందలమంది బిడ్డల ప్రణార్పణే తెలంగాణ.

- తెలంగాణ ఉద్యమకారులను కాలయాపన చేయకుండాగుర్తించాలి.

**కొత్తగూడెం అక్టోబర్ 24 మీ వార్త ఆర్ సి:**

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద గల తెలంగాణ విద్యార్థి అమరవీరుల స్థూపం ఆవిష్కరణ జరిగి 16 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి అమరవీరుల సంస్మరణ సభలో విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుగ్యాల సుధాకర్, రాజకీయ జేఏసీ కన్వీనర్ కొనసాల వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1969 నుండి 2009 తొలి మలి దశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలలో వేలమంది విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేసి అమరులయ్యారని వారి అందరిని స్మరించుకుంటూ వారి త్యాగాలకు చిహ్నంగా 2010 అక్టోబర్ 25న విద్యార్థి జేఏసీ మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమరవీరుల స్థూప నిర్మాణం చేసి, ఆవిష్కరణను ప్రజా గాయకుడు ఉద్యమకారుడు గద్దర్ గారిచే ఆవిష్కరించి సభను ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ముందుగా పూల మాలలతో అలంకరించిన స్థూపం వద్ద పూలు చల్లుతూ అమరులకు నివాళులు అర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. మణుగూరు ప్రాంతం మలిదశ ఉద్యమంలో రాష్ట్రంలో ప్రత్యేకతను సంపాదించుకుందని, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దిలే నిరాహార దీక్షలు ధర్నాలు రాస్తారోకలు వంటావార్పులు సకల జనుల సమ్మెలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం కోసం తమ కర్తవ్యాన్ని బాధ్యతని నిర్వర్తించినారు అని తెలిపారు, గత 12 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమకారులను గుర్తించడం లో విఫలం చెందాయని ప్రస్తుతం ఉద్యమకాలను గుర్తించుటకు వేసిన కమిటీ త్వరగా ఉద్యమకారులను గుర్తించి అమరులైన కుటుంబాలను ఆరోగ్యం దెబ్బతిన్న వారిని ఆర్థికంగా నష్టపోయిన వారిని ఆదుకోవాలని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, హెల్త్ కార్డులను ఇంటి స్థలాన్ని ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఇతర వక్తలు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమాలకారుల ఐక్యత చాటాలని, ఈ యొక్క స్తూపం వద్ద చుట్టూ పరిశుభ్రతను పాటించేలా పూల మొక్కలు పెంచి ఒక సుందరమైన చిన్న వనంగా ఏర్పాటు చేయాలని ఈ యొక్క సమావేశానికి హాజరైన సర్పంచ్ మాధవరావు గారిని ఉప సర్పంచ్ సురేష్ ని కోరారు.



సభలో వక్తలందరూ ఆనాటి తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను తలుచుకుంటూ ఆ నాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. సభకు హాజరైన అందరూ ఈ యొక్క సంస్మరణ సభను ఏర్పాటు చేసిన విద్యార్థి చేసి అభినందించారు వారి యొక్క ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. యొక్క సమావేశానికి విద్యార్థి నాయకుడు,కవి జంపాల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా విద్యార్థి జేఏసీ నాయకులు అనిల్ కుమార్ దినేష్ రాబిన్ రాజకీయ జే ఏ సి నాయకులు జీవి, సమ్మయ్య, శ్రీనివాస్, రుద్ర నాగరాజు, లాల్ మహమ్మద్, నాగూర్ మిరా, రమేష్, రఘుపతి, జోషి, హుస్సేన్, శివ, రామరాజు, జి శ్రీనివాస్, ఆనంద్, వినోద్, చంద్రమౌళి, సతీష్, జగదీష్, చారి, సదానందం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 31న కొత్తగూడెంలో ఆవిర్భావ సభ రద్దు.

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి మెంతన సంజీవరావు తొలగింపు.
- తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రాచమోని నాగభూషణం.

**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** కొత్తగూడెం కేంద్రంగా ప్రకటించిన 31న ఆవిర్భావ సభను రద్దు చేసినట్లు తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రాచమోని నాగభూషణం పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భవించి ఈ నెల 9 నాటికి 17 ఏండ్లు పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆవిర్భావ సభ జరపాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఖమ్మం జిల్లా నుండి ప్రధాన బాధ్యతల్లో కొనసాగుతున్న మెంతన సంజీవరావు రాష్ట్ర కమిటీ నిర్ణయాన్ని పక్కకునెట్టి, రాష్ట్ర కమిటీ, జిల్లా కవిటీలతో ఏమాత్రం చర్చించకుండానే కొత్తగూడెంలో 17వ ఆవిర్భావ సభ కరపత్రం ముద్రించి పంపిణీ చేస్తున్నాడని పేర్కొన్నారు. అందుకే అత్యవసరంగా రాష్ట్ర కమిటీ సమావేశమై సంజీవరావు వైఖరిపై చర్చించినట్లు తెలిపారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరవ్వాలని కోరినప్పటికీ కమిటీని బేఖాతరు చేస్తూ సంజీవరావు హాజరు కాలేదన్నారు. తన నియంతృత్వ, మొండి వైఖరి, ఆర్థిక అరాచకత్వం, టీపీఎఫ్ నియమ నిబంధనావళికి పూర్తిగా విరుద్ధమైనదని రాష్ట్రకమిటీ భావించి ఏకగ్రీవంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుండి సంజీవరావును తొలగించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం ప్రకటించిన మరుక్షణం నుండి సంజీవరావు రాష్ట్ర, జిల్లా ప్రధాన బాధ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. ఇప్పటికైనా మెంతన సంజీవరావు టీపీఎఫ్ విచ్చిన్న కుట్రలు కుయుక్తులు మానుకొని అక్టోబర్ 17న జరిగిన రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని సూచించారు. అక్టోబర్ 31న కొత్తగూడెం సభను రద్దు చేస్తున్నట్లుగా మరొకసారి స్పష్టం చేశారు. సంస్థలో పొడచూపిన సమస్య మొత్తానికి సంజీవరావే బాధ్యుడని, చిన్న చిన్న పొరపాట్లు, విజ్ఞతతో అర్థం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలు ప్రజాస్వామికవాదులు, మేధావులను కోరారు. ప్రజా ఉద్యమం ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా సాధించబడుతుందని విశ్వసించిన పలు జేఏసీలు, సంఘాలు, పార్టీలు, వ్యక్తులతో తెలంగాణ ప్రజాఫ్రంట్ నిర్మాణమైందన్నారు. టీపీఎఫ్ ఒక రాజకీయ ఉద్యమ సంస్థ అని, నాటి టిఆర్ఎస్, కాంగ్రెస్ దోబూచులాట ప్రత్యామ్నాయంగా ప్రజలకు ప్రజాస్వామిక తెలంగాణ సాధన కోసం పోరాట మార్గం చూపిందని పేర్కొన్నారు. సమస్యల ప్రాతిపదికన చిత్తశుద్ధితో పోరాడే పార్టీలతో కలిసి ఐక్య పోరాటాలు చేయడానికి తావట్లల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. అంశాలు, కార్యక్రమాలు, సవ్యస్ల ప్రాతిపదికగా కలిసి పనిచేసామన్నారు. ఈ మ్నెడియా సమావేశంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లూరి ప్రవీణ్ కుమార్, టిపిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, భానోత్ రామారావు, గంగపురం సత్తయ్య, సీనియర్ నాయకులు నిమ్మల రాఘవులు, గుంజులూరి కోటయ్య, టీపీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామటెంకి అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చావా రమేష్, కోశాధికారి దురుసోజు రమేష్ నాయకులు కే,దశరథ, కె.వెంకన్న చారి, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## గేటు కారేపల్లి లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సహాయక కేంద్రం ప్రారంభం.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి కాంగ్రెస్ నేత గుడిపూడి తిరుమల రావు.



**కారేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం 18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి తిరుమల రావు కోరారు. మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు సహాయక కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గుడిపూడి మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఫారం 18 ను సమర్పించి తమ పేరును సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు సమయంలో వ్యక్తిగత వివరాలు, చిరునామా, విద్యార్హత వివరాలతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని తెలిపారు. దరఖాస్తును సబ్మిట్ చేసే ముందు నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించాలని, దరఖాస్తు అనంతరం వచ్చే ఎకనాలెడ్జ్మెంట్ ను భద్రపరుచుకుని దరఖాస్తు స్థితిని పరిశీలించుకోవాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవడం ద్వారా అర్హులైన పట్టభద్రులు తమ ప్రజాస్వామ్య ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం పొందుతారు. అన్నారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ, ధారావత్ బీముడు, కడియాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దిండు నారమ్మ మృతదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు.

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎలమద్ది అప్పారావు, మూడు కృష్ణ ప్రసాద్, ఆదూరి ప్రసాద్.

**కామేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో దిండు నారమ్మ (80) మృతి చెందడంతో ఆమె మృతదేహం పై గ్రామ పెద్దలు, బిఆర్ ఎస్ నాయకులు ఎలమద్ది అప్పారావు, జిల్లా నాయకు లు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, మండల నాయకు లు ఆదూరి ప్రసాద్ ఆదివారం పూలమాలవేసి నివాళు లర్పించారు.ఆమె మృతి పట్ల సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసోత్ కిసాన్, పసుమర్తి సత్యాలు, ధరావత్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కోటమైసమ్మ జాతర.

- 26న హుండి లెక్కింపు.
- జాతరలో సేవలందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఈవో, చైర్మన్.



**కారేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** దసరా పండుగ రోజున ప్రారంభమైన కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి




జాతర ఆదివారం ముగిసింది. ఆరు రోజుల పాటి నిరంతరాయం సాగిన జాతరకు ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి కోటమైసమ్మ అమ్మవారిని దర్శించుకోవటంతో పాటు జాతరలో సందడిగా గడిపారు. జాతరలో సింగరేణి సీఐ ఎన్ సాగర్, ఎస్సై బైరు గోపీ ఆధ్వర్యంలో పోలీసులు నిరంతర భద్రత పర్యవేక్షణతో ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. జాతర కు వచ్చే వాహనాలను నియంత్రించటంలో పోలీసులు సఫలీకృతులైనారు. వైద్య సిబ్బంది సైతం పగలు సమయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరను కోటమైసమ్మ ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కే.వెంకటయ్య లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఆలయానికి వచ్చే అతిథులను ఆహ్వానిస్తూ అందరి అభిమానాన్ని చూరగొన్నారు. జాతర విజయవంతం కావటంలో కృషి చేసిన పోలీసు, ఇతర ప్రభుత్వశాఖల అధికారులకు ఈవో, ఆలయ చైర్మన్ లు కృతజ్ఞతలు తెలిపారు. జాతర హుండీ లెక్కింపు దేవదాయశాఖా ఉన్నతాధికారుల సమక్షంలో 26వ తేదిన నిర్వహించటం జరుగుతుందని వారుతెలిపారు.

## కళాకారుల దినోత్సవమును పురస్కరించుకొని కళాకారులను సన్మానించిన జిల్లా కాంగ్రెస్ కమిటి.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.
- సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో కళాకారుల దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు శ్రేణులుతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి,అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు నాగరాజు మరియు 35 మంది కళాకారులను సన్మానించినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లోకేష్ యాదవ్, బాలాజీ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, కొట్టే రాజశేఖర్, పాటి నర్సయ్య, వేల్పుల మురళి, మద్దినేని రమేష్, గుమ్మా రోశయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ఎస్ మైనారిటీ నేత.



**కారేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**

మండల కేంద్రమైన కారేపల్లి పంచాయితీ ఐదో వార్డ్ నెంబర్ బేకరీ నిర్వాహకులు యాకుబ్ కూతురు సమీరా ఎంగేజ్మెంట్ వేడుకల్లో జిల్లా మైనారిటీ నాయకులు షేక్ గౌసిద్దీన్ ఆదివారం పాల్గొన్నారు. ఆయనతో పాటు మైనార్టీ నాయకులు ఎండి కలిలుల్లా ఖాన్ షేక్ మోసి తోహి ద్ అజారుద్దీన్ అబ్దుల్ వాహిద్ తదితరులు ఉన్నారు.

# గోదావరి జలాలను ఒడిసిపట్టి..
# వేసవి తాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష్యం.

- దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటి నిల్వకు చర్యలు.
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపుపై ప్రజలకు పిలుపు.
- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**





ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.ఆనకట్టపై ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు చేపడుతున్న పనులను పరిశీలించిన మంత్రి, పనుల పురోగతి, గోదావరి నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మగారిపల్లి నుంచి దుమ్ముగూడెం వరకు పడవలో ప్రయాణిస్తూ ఆనకట్ట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుమ్ముగూడెం వైపు ఆనకట్టపై ఇసుక బస్తాలతో చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని, అవసరమైతే అదనపు కార్మికులను నియమించి, పడవలను పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాస్త్రవేత్తలు వ్యక్తం చేస్తున్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగం, ప్రజారోగ్యం, పశుసంపదపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను భయాందోళనలకు గురిచేయడం తమ ఉద్దేశం కాదని, రానున్న పరిస్థితులను ముందుగానే అర్థం చేసుకుని నష్టాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన, ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ ఏడాది వర్షపాతం లోటు, నదులు, వాగులు, వంకల్లో తగ్గిన నీటి ప్రవాహాలు, రిజర్వాయర్లలో పరిమిత నీటి నిల్వల కారణంగా భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో బోర్ల నుంచి నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చడం ప్రధాన సవాలుగా మారే అవకాశం ఉందన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాలని, నీటి వృథాను నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి గోదావరి నీటిని నిల్వ చేయడం ద్వారా రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సూచనల మేరకు ఆనకట్టపై సుమారు ఒక మీటర్ ఎత్తున ఇసుక బస్తాల పొరలను ఏర్పాటు చేసి దాదాపు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ నీటి నిల్వ ద్వారా తాగునీటి అవసరాలకు అవసరమైన నీటిని అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సాధారణంగా వేసవిలో గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటిని నిల్వ చేయడం అవసరమని తెలిపారు .ఆనకట్టపై ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేసేందుకు రోజుకు 10 వేల నుంచి 15 వేల బస్తాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సుమారు లక్షన్నర ఇసుక బస్తాలు అవసరం అవుతున్నాయాన్నారు. అవసరాన్ని బట్టి కార్మికుల సంఖ్యను పెంచి, పనులకు ఆటంకం కలగకుండా అదనపు పడవలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ వర్ష సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ గోదావరి ప్రవాహంలో వచ్చే మార్పులకు అనుగుణంగా పనులు నిర్వహించాలని, ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసి ప్రవాహం పెరిగినప్పటికీ చేపట్టిన పనులకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే నీటి నిల్వలను కాపాడుకోవడం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీని సమన్వయంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆనకట్ట వద్ద నీటిని నిల్వ చేస్తూనే అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఒక టీఎంసీ నీటి నిల్వ లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సాగులో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా పరిస్థితులను అంచనా వేసుకుని అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని కోరారు. తక్కువ నీటితో పండే కూరగాయలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూమిలో ఉన్న తేమ, నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, అధిక నీటి అవసరం ఉండే పంటల సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రస్తుత సీజన్‌లో అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టుకు నీటిని అందించడంతో పాటు వైరా, లంకసాగర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మల చెరువు, సింగభూపాలం, అన్నదైవం, మూకమామిడి వంటి చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాల పెంపు, పశువులకు నీటి లభ్యత, రైతుల సాగు అవసరాలకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడంతో పాటు పండించిన పంటలను కొనుగోలు చేయడం, రైతు భరోసా వంటి సహాయక చర్యలను కొనసాగిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్నామని మంత్రి తెలిపారు. రానున్న కాలంలో కరువు పరిస్థితులు ఏర్పడే ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అఖిలపక్షంతో చర్చించి, అవసరమైన సహాయ సహకారాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని మంత్రి సూచించారు. పంట కాలువల మరమ్మతులు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల్లో పూడికతీత, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామీణ ఉపాధిని పెంచడంతో పాటు భవిష్యత్తులో నీటి వనరులను మెరుగు పరుచుకోవచ్చన్నారు. పశువులకు, అవసరమైన చోట అడవి జంతువులకు కూడా నీటి లభ్యత కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొంటూనే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.నీటి పొదుపు, విద్యుత్ పొదుపు, ప్రజారోగ్య పరిరక్షణపై గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. రైతు వేదికలు, గ్రామసభల ద్వారా రైతులకు వాతావరణ పరిస్థితులు, పంటల ఎంపిక, నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, రెవెన్యూ శాఖల అధికారులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని ఆదేశించారు. రానున్న కాలంలో నీటి కొరత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు, ప్రజలు, కూడా భాగస్వాములు కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నీటి వనరుల పరిరక్షణ, తాగునీటి పొదుపు, రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ శాఖా ఎస్ ఈ, అమ్మగారి పల్లి సర్పంచ్ కవిత, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం.

- అక్టోబర్ 28న అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం.
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఖమ్మం జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత వాతావరణ శాఖ అక్టోబర్ 25న జారీ చేసిన వాతావరణ బులెటిన్ ప్రకారం ఈ నెల 27న జిల్లాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 28న జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని పేర్కొన్నారు. అక్టోబర్ 29న కూడా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో రైతులు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఆశ్రయం పొందరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు, రైతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రక్తదాన శిభిరం ను విజయవంతం చేయండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల.

**నేలకొండపల్లి అక్టోబర్ 24 మీ వార్త ఆర్ సి:**



నేలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో చేతనములు మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరం ను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... ప్రజాసేవలో నిరంతరం పని చేసే నాయకుడు పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 28 న రక్తదాన శిభిరం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల వద్ద రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం.: ప్రాణదానం అన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యత గా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దమ్మపేట సర్పంచ్ దంపతులకు మున్నూరు కాపు నాయకుల అభినందనలు.

- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ములకలపల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు.



**దమ్మపేట అక్టోబర్ 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు దంపతులను ములకలపల్లి మండల మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన సర్పంచ్‌లలో అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి ఏకైక సర్పంచ్‌గా పగడాల రమాదేవి పాల్గొనడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని, ప్రజా సమస్యల పరిష్కారానికి చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మేకల వెంకన్న, ప్రధాన కార్యదర్శి పుష్పాల చంద్రరావు, మున్నూరు కాపు సీనియర్ నాయకులు పువ్వాల మంగపతి, దమ్మపేట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాసరావు, వనమాల దుర్గారావు తదితరులు సర్పంచ్ దంపతులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధితో పాటు రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ దమ్మపేట గ్రామానికి అశ్వారావుపేట నియోజకవర్గానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో
# నిర్వహించిన పాత్రికేయుల సమావేశం.

**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ముఖ్య అతిథిలుగా హాజరైన ఏ పి సి సి ఉపాధ్యక్షులు, ఓట్ బచావో కార్యక్రమ ఏ ఐ సి సి అబ్జర్వర్ ఖమ్మం క్లస్టర్ ఇంచార్జి వేగి వెంకటేష్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి, సర్ కార్యక్రమ ఖమ్మం జిల్లా ఇంచార్జి దుద్దిళ్ళ శ్రీనుబాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో కారణంగా తీవ్ర సంక్షోభం ఏర్పడిందని ఇది ప్రకృతి వైపరీత్యం. దీనిపై గ్రామ గ్రామాన రైతులకు ప్రజలకు ఎల్ నినో పై అవగాహన కల్పించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ప్రతి కార్యకర్త సామాజిక సేవా దృక్పథంతో ప్రజల్లోకి వెళ్లాలనీ, అవగాహన కల్పించాలని కోరారు. సర్ ప్రక్రియపై రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా కేంద్రంలోని మోదీ, అమిత్ షా, బిజెపి ప్రభుత్వం సర్ పేరుతో అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోంది. బడుగు, బలహీన, గిరిజన వర్గాల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోందన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని దీనిపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇండియా కూటమితో కలిసి పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా నవంబర్ 01న ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే భారీ ర్యాలీకి ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ర్యాలీని జయప్రదం చేయాలని దిశా నిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సర్వోత్తం రెడ్డి గెలుపే లక్ష్యం. అందుకోసం ఓటర్ నమోదును వేగవంతం చేయాలి. జిల్లాలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేయించాలని తద్వారా ఓటు బదలాయింపు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సుడా చైర్మన్ ఖమ్మం జిల్లా సర్ కో ఆర్డినేటర్ లు చక్కిలం రాజేశ్వరరావు, దైదా రవీంద్ర, నాగ సీతారాములు,లోకేష్ యాదవ్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి లు శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి పాలేరు నియోజకవర్గ ఇంచార్జి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేషన్ కమిటీ సభ్యులు కోసూరి ప్రసాద్, ఏలూరి శ్రీనివాస్, పాలకుర్తి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమతంగా ఉండాలి.
## వ్యవసాయ అధికారి ఏవో యం. రాధా.




**నేలకొండపల్లి అక్టోబర్ 24 మీ వార్త ఆర్ సి:** ప్రస్తుత పరిస్థితులలో రైతులు అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు... ఈ నెల 28 నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపినట్లు పేర్కోన్నారు. కావునా ప్రస్తుతం వరి కోతకు సిద్ధంగా ఉన్న రైతులు పత్తి ఏరటానికి సిద్ధంగా ఉన్న రైతులు ఈ రోజు నుంచి మంగళవారం లోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. పత్తి, వరి రైతులు అప్రమతంగా ఉండి ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. రైతులు ప్రస్తుత పరిసితుల ను అర్ధం చేసుకోవాలని సూచించారు. వర్షాలు వలన రైతులు ఎవరూ కూడ నష్ట పోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయం పై గ్రామాలలో రైతులనుచైతన్యం చేయాలన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం
## ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం.



**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యవర్గం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ యం.డి సలీం,హౌస్ బిల్డింగ్ సొసైటీ ముఖ్య సలహాదారులు కె. కోటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీ బి రామారావు, జిల్లా కోశాధికారి ఎస్వీ ప్రసాద్,డివిజన్ అధ్యక్షులు లింగంపల్లి గంగన్న, గౌరవ సలహాదారులు నరసింహారావు, కొత్తగూడెం జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు కే. రాఘవులు, కో కన్వీనర్ నాగరాజు, కొత్తగూడెం జిల్లా ముఖ్య సలహాదారులు ఆదినారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జిల్లాలో అకాల మరణం చెందిన డ్రైవర్ సభ్యులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రభుత్వ డ్రైవర్లు ఉండి వాహనాలు లేని చోట కొత్త వాహనాలు కొనుగోలు చేయాలి అని ఉద్యోగులకు రావలసిన పి.ఆర్.సి, డి ఏ, బకాయిలు త్వరలో ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరనైనది. ఈ విషయములను టీజీ. జేఏసీ ద్వారా ప్రభుత్వానికి తెలియపరచనైనది.

## కళాకారులకు సన్మానం.
## బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి.



**నేలకొండపల్లి అక్టోబర్ 24 మీ వార్త ఆర్ సి:** మండలం లోని వివిధ రంగాల కళాకారులను బీజేపీ మండల కమిటి "ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రపంచ కళాకారుల దినోత్సవం సందర్భంగా కళాకారుల సన్మాన కార్యక్రమం ను చేపట్టారు. మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన కళాకారులు ఏపూరి సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడారు... సమాజం కు మానసిక ఆనందంతో పాటు సాంస్కృతిక చైతన్యం ను అందించే చిత్రకారులు, శిల్పులు, మరియు సకల కళాకారుల సేవలు మరవలేనివి అన్నారు. వారిని గౌరవించుకోవటం మన భాధ్యత అన్నారు. కళాకారుల కుంచె కు సాటి మరోకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, కాళంగి వెంకటేశ్వర్లు, మూడు రమేష్. కందరబోయిన గోపి తదితరులు .

## యూత్ లిటరరీ ఫెస్ట్‌లో
## ఖమ్మం యువ రచయితల సత్తా.

- నాగార్జున సాగర్‌లో నిర్వహించిన సాహిత్య వేడుకలో యువ రచయితల ప్రతిభకు ప్రశంసలు.



**ఖమ్మం అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో నాగార్జున సాగర్‌లోని బుద్ధవనంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యూత్ లిటరరీ ఫెస్ట్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన యువ రచయితలు పాల్గొని తమ సాహితీ ప్రతిభను చాటుకున్నారు. తమ రచనలు, కవితా పఠనాలతో పలువురు సాహితీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. ఈ ఉత్సవంలో నిర్వహించిన కథా చర్చలో ఖమ్మం జిల్లాకు చెందిన ఆనం ఆశ్రితా రెడ్డి, పెద్దపల్లి తేజస్వి, నల్లా భాను చందర్ పాల్గొన్నారు. కవిత్వ చర్చా కార్యక్రమంలో సాధన తేరాల, ఇల్లందుకు చెందిన హిమాంశుక, భద్రాచలం నుంచి సాయి కుమారి, రాజ్యలక్ష్మి, దుర్గాచారి పాల్గొని తమ కవితా ప్రతిభను ప్రదర్శించారు.యువతలో సాహిత్యాభిరుచిని పెంపొందించడం, రచనా నైపుణ్యాలను ప్రోత్సహించడం, సాహిత్యంపై చర్చలకు వేదిక కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. స్టీమర్‌లో నిర్వహించిన యువత కవితా పఠనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పలువురిని ఆకట్టుకుంది. తెలంగాణ సాహితి ఖమ్మం జిల్లా కన్వీనర్ కటుకోర్ఖ్వుల రమేష్ జిల్లా బృందానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. యువ రచయితలు రాష్ట్రస్థాయి సాహిత్య వేదికపై తమ ప్రతిభను చాటుకోవడం పట్ల సాహితీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# నవంబర్ 6లోగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు పూర్తి చేయాలి.

- అర్హులైన పట్టభద్రులు వెంటనే పేర్లు నమోదు చేసుకోవాలి: సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు.



**చర్ల అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సీపీఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు చేసుకునేందుకు నవంబర్ 6వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున అర్హులైన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న వారు సైతం తిరిగి ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. డిగ్రీ, పీజీ వంటి ఉన్నత విద్యను పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించిన యువత, ఉద్యోగులు, ఇతర అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఓటరు జాబితాలో తన పేరు ఉందో లేదో నిర్ధారించుకోవాలని మచ్చ రామారావు అన్నారు. ఓటరు నమోదు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి సంబంధిత అధికారుల ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. నవంబర్ 6 చివరి గడువు కావడంతో పట్టభద్రులు అప్రమత్తమై సకాలంలో ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బెండబోయిన మురళీమోహన్, సీపీఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, భీమగోని నవీన్, నల్లగట్ల మూర్తి, నాయకులు గొల్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పర్యటన విజయవంతం చేయండి.

- మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు.



**నేలకొండపల్లి అక్టోబర్ 24 మీ వార్త ఆర్ సి:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలంలో పర్యటన చేయనన్నట్లు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. పర్యటన లో భాగంగా ఉదయం 10:00 గంటలకు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రంలో అభివృద్ధి పనులకు భూమిపూజ. ఉదయం 10:30 గంటలకు అనాసాగరం నుంచి పమ్మి వరకు నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనన్నట్లు తెలిపారు. ఉదయం 10:45 గంటలకు భైరవునిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గుండపనేని కమలమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు. ఉదయం 11:00 గంటలకు నేలకొండపల్లి రైతు వేదికలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ జరుగుతుందన్నారు. ఉదయం 11:30 గంటలకు నేలకొండపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన గోగినేని పుండరీకాక్షయ్య కుటుంబ సభ్యులను ప్రమర్శించిననుట్లు తెలిపారు. నేలకొండపల్లి మండలంలో మన ప్రియతమ నాయకులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మరియు శ్రీనివాసరెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అయ్యప్పలకు అన్నదానం ప్రారంభం.
## ప్రారంభించిన భూక్య ఉపేందర్ నాయక్.



**నేలకొండపల్లి అక్టోబర్ 26 మన మీ వార్త:** మండల కేంద్రంలోని అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం కార్యక్రమం ను ఆదివారం ప్రారంభించారు. మండల కేంద్రం లోని రుచి



చికెన్ సెంటర్ యాజమాని భూక్యా ఉపేందర్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ను చేపట్టారు. అయ్యప్ప మాలధారణ భక్తులకు ప్రతీ రోజు 500 మంది కి పైగా భక్తులకు అన్నదానం చేసేలా కార్యచరణ ను చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా దాత ఉపేందర్ మాట్లాడారు... అన్నదానం కోసం ప్రత్యేకంగా షెడ్డు ను నిర్మించినట్లు తెలిపారు. గతేడాది మాదిరిగానే 41 రోజుల పాటు అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. కావునా భక్తులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప గురుస్వాములు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే జారె.

- చంద్రుగొండ మండలంలో పలు గ్రామాల్లో నమోదు కేంద్రాల సందర్శన.



**చంద్రుగొండ అక్టోబర్ 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి డిజిటల్ విధానంలో ఆన్‌లైన్ ద్వారా ఓటర్ నమోదు ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు, దామరచర్ల, అయ్యనపాలెం, సీతాయిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి నమోదు కార్యక్రమం జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ఆన్‌లైన్ విధానంలో ఓటరు నమోదు చేపడుతున్న కేంద్రాల వద్ద సంబంధిత ప్రక్రియను పరిశీలిస్తూ నమోదు కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కుటుంబం పూర్తి స్థాయి కాంగ్రెస్ కుటుంబమని కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందించిన ఆ కుటుంబ సభ్యుడిని గెలిపించడంలో మండల కాంగ్రెస్ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి కీలక పాత్ర పోషించాలని అభ్యర్థి విజయమే లక్ష్యం గా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లమోతు రమణారావు, సీనియర్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, తుమ్మలపల్లి సురేష్, సారేపల్లి శేఖర్, జిల్లా దిశాకమిటీ సభ్యులు బొర్రా సురేష్, సర్పంచులు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పట్టభద్రులను సమాయత్తం చేయాలి.



**అనపరెడ్డిపల్లి అక్టోబర్ 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్సా వెంకటేశ్వరరావు అధ్యక్షతన సీనియర్ నాయకులు భానోత్ భీముడు , అశ్వారావుపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కోఆర్డినేటర్ పాలకుర్తి సుమిత్ పర్యవేక్షణలో మండల ముఖ్యనాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులతో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు లిజారె ఆదినారాయణ హాజరై త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకుంటున్న పట్టభద్రులను నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు స్వయంగా కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని తెలిపారు. నమోదైన పట్టభద్రుల ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ మొదటి ప్రాధాన్యత ఓటు విషయంలో పార్టీ అభ్యర్థికి మద్దతు కోరాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పట్టభద్రులను సమాయత్తం చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు.

## నాగుపల్లిలో డ్వాక్రా మహిళల
## కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె.



**దమ్మపేట అక్టోబర్ 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ భవనం మహిళల సమావేశాలకు సంఘ ముఖ్య కార్యకలాపాలకు ఉపయోగపడనుంది. డ్వాక్రా మహిళలకు అవసరమైన వసతులు కల్పించడంలో భాగంగా ఈ నిర్మాణం చేపట్టనున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పీసీసీ సభ్యులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కుంపటి వేణు, మారగాని నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కాసిన కుమారి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించండి.

- ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ చాడ కిషన్ రెడ్డి.
- పార్టీ గెలుపుకు ఇప్పటి నుండే కృషి చేయాలని పిలుపు.
- ముచ్చర్ల లో విజయవంతం గా బిఆర్ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశం.
- సమన్వయ కమిటీ ఏర్పాటు.

**కామేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:**

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమో దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ చాడ కిషన్ రెడ్డి,నియోజక వర్గ నాయకులు బానోత్ హరి సింగ్ నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇప్పటి నుండే సైనికుల పని చేయాలని కోరారు.కామేప ల్లి మండలం ముచ్చర్ల గ్రామం లో గ్రామ శాఖ అధ్యక్షులు తూము బాబు నివాస గృహంలో ఆదివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్వహించిన పార్టీ సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు పై వారు దిశా నిర్దేశం చేశారు.అనంతరం మండల సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు.మండల స్థాయిలో సమన్వయ కమిటీ సభ్యులుగా అంతోటి అచ్చయ్య, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, సామ మోహన్ రెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, కాట్రాల రాంబాబు, మూడు శ్రీను లను నియమించారు. ఈ సమావే శంలో



సర్పంచ్ లు జాటోత్ జాయ్ లూసి, మాలోత్ కిషన్ నాయక్, ప్రసాద్ ఉప సర్పంచ్ గడ్డం వెంకటేశ్వర్లు, సతకోటి హనుమంతరావు, ఆదూరి ప్రసాద్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, రామకృష్ణ, కన్నమాల రాంబాబు, దుద్దుకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి సస్పెండైన వ్యక్తి చిల్లర రాజకీయం.

- తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు.
- కెప్టెన్ బంజర కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ ఖాసిం.
- పార్టీ కి ద్రోహం చేసిన వ్యక్తి తో మాకెలాంటి సంబంధం లేదు.

**కామేపల్లి అక్టోబర్ 25 మీ వార్త ప్రతినిధి:** పార్టీ వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతూ,కాంగ్రె స్ పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కామేపల్లి మండలం కెప్టెన్ బంజర కాంగ్రెస్ గ్రామ శాఖ తీవ్రస్థా యిలో ధ్వజమెత్తింది.స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ నాయకుల పేర్లను అక్రమం గా వాడుకుంటూ తప్పుడు ప్రచారాలతో ప్రజలను దారి మళ్లించేందుకు కుట్రలు ప న్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షు డు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో నాయకులు తౌడిశెట్టి భద్రయ్య, గుంపెనపల్లి



నాగేశ్వరరావు,కేలోత్ గోపి తదితరులు మాట్లాడుతూ అసత్య ప్రచారం తీరును తీవ్రంగా ఖండించారు. అనంతరం వారు మాట్లాడుతూ "గతంలోనే పార్టీ విధివిధానాలకు విరుద్ధంగా ప్రవర్తించిన సదరు వ్యక్తిని పార్టీ నుంచి అధికారికంగా సస్పెండ్ చేసి, శాశ్వతంగా పక్కన పెట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కృతుడైన ఆ వ్యక్తికి, గ్రామ కాంగ్రెస్ శాఖకు గానీ, మా నాయకులకు గానీ ఎలాంటి సంబంధమూ లేదన్నారు. వెళ్లిపోయింది కేవలం ఆ ఒక్కడే అని ఇతర



పార్టీల వ్యక్తుల పేర్లను కలుపుకొని, అబద్ధాలను ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఆపాదిస్తే చూస్తూ ఊరుకోబోం" అని హెచ్చరించారు. గ్రామ ముఖ్య నాయకుల పేర్లను వాడుకుంటూ తప్పుడు వార్తలతో చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటు వంటి అసత్య ప్రచారాలను,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎవరూ నమ్మవద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# ఘనంగా యోగ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగ టీచర్స్ వర్క్ షాపు, యోగా చికిత్స పుస్తక ఆవిష్కరణ.

**భద్రాచలం అక్టోబర్ 26 మన మీ వార్త:** భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామ కాకతీయ గ్రాండ్స్ వేదిక గా యోగ ఉపాధ్యాయులకు సుమారు 10 గంటలు నిర్విరామంగా యోగ టీచర్స్కు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. యోగ భారతి ట్రస్ట్ నిర్వాహకులు పైడం నాయుడు ఆధ్వర్యంలో యోగా టీచర్స్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశప్ప గౌరవ అతిథిగా, రిటైర్డ్ ఏ టి డబ్ల్యూ, ఆధ్వర్యంలో యోగి టీచర్స్ కు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుండి చాలామంది యోగ శిక్షణ టీచర్స్ కు సుమారు పది గంటల పాటు నిర్విరామంగా వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో "యోగ భారతి ట్రస్ట్ చైర్మన్ మరియు యోగా గురువు, పైడం నాయుడు గారు మాట్లాడుతూ.. యోగ టీచర్ల టీచింగ్ నైపుణ్యాలు ఉపయోగాలు, ఆవశ్యకత, లక్ష్యాలు ఈ సమాజానికి ఎంత ఉపయోగకరమో తెలియజేశారు. వివిధ



రాష్ట్రాలలో యోగా భారతట్రస్టు ఆధ్వర్యంలో 2000 మంది శిక్షణ ఆయుష్మ డిపార్టుమెంటు కేంద్ర ప్రభుత్వం ద్వారా యోగ టీచర్లుగా సర్టిఫికెట్లు పొందారు అని అనేకమంది యోగ టీచర్స్ ను తయారుచేసిన ఘనత ఒక "యోగ భారతి ట్రస్ట్" కి దక్కిందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి, యోగ మెడిటేషన్ లాంటిదని ఆరోగ్యం మన బాధ్యత అనే నినాదాలు పాటిస్తూ సమాజానికి తెలియజేసినారు.

అనంతరం యోగ భారతి ట్రస్ట్ నిర్వాహకులు పైడం నాయుడు గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు, హాజరైన యోగ ఉపాధ్యాయులకు "పార్టిసిపేషన్




సర్టిఫికెట్స్ యోగ భారతి ట్రస్ట్ నిర్వాహకులు పైడం నాయుడు చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏటిడబ్ల్యూ యోగ టీచర్, కే సీతారాములు పాల్గొని ఆరోగ్య తెలంగాణ సాధించడానికి యోగా ను విశ్వ వ్యాప్తం చేయడానికి కృషి చేయాలని, శిక్షణ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన యోగ శిక్షణ టీచర్స్ శ్రీ యోగ భారతి ట్రస్ట్ నిర్వాహకులు పైడం నాయుడు, ముత్తయ్య, దేశప్ప పలువురు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్వీజ మాసం గోదావరి నది హారతి చాలా విశేషమైనది.



- భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షులు రామవజ్జల రవికుమార్.

**భద్రాచలం అక్టోబర్ 25 మన మీ వార్త:** ఆశ్వీజ మాసం చాలా విశేషమైన రోజున భక్తుల కోలహాలం జై జై దానాలతో భద్రాచలం గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని పురోహితులు రామవజ్జల రవికుమార్ అన్నారు.

ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి కరకట్ట ప్రాంతంలోని ఆంజనేయస్వామి గుడి ఆవరణలో నిర్వహించిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో ఆదివారం లోక కళ్యాణార్థం గోదావరి మాత, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో ఆశ్వీజ మాసం దేవి శరన్నవరాత్రులు పూర్తిచేసుకుని పూర్ణిమ ఘడియల సమయంలో గోదావరి మాతకు, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, పున్నమి రాత్రి సందర్భంగా చంద్ర భగవానునికి లోక కళ్యాణార్థం ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని కాంక్షిస్తూ చంద్ర భగవానుని హారతులు సమర్పించడం వలన ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి జరుగుతుందని, గోదావరి హారతి వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన భక్తులకు తెలిపిన అనంతరం భక్తి గీతాలతో భక్తుల జై శ్రీరామాయ నమః అని శ్రీరామ స్మరణతో గోదావరి నదికి గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు.

అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ చేసి, పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన అనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం



నిర్వహిస్తున్న ఈ మహోత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, పి ఎస్ ఎన్ రెడ్డి, కావ్య దంపతులు ఆధ్వర్యంలో ప్రసాదం భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి భద్రాచలం సంఘం తరపున అందించారని ఆయన అన్నారు. అంతకుముందు చిన్నారి కీర్తన చేసిన నృత్యాన్ని భక్తులు తిలకించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రామాచార్యులు, చంద్రశేఖర్ శర్మ, తేజ శర్మ, శివ, తిరుపతిరావు, పి ఎస్ ఎన్ రెడ్డి మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుపల్లిలో డ్వాక్రా మహిళల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె.





**దమ్మపేట అక్టోబర్ 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. ఈ భవనం మహిళల సమావేశాలకు సంఘ ముఖ్య కార్యకలాపాలకు ఉపయోగపడనుంది. డ్వాక్రా మహిళలకు అవసరమైన వసతులు కల్పించడంలో భాగంగా ఈ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీసీసీ సభ్యులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కుంపటి వేణు, మారగాని నాగేశ్వరరావు, వార్డు సభ్యులు కాసిన కుమారి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని పొదుపుగా వాడాలి.. ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి: మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్** గ్లోబల్ వార్మింగ్, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, భూగర్భ జలాల సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పనుల్లో భాగంగా 31వ డివిజన్‌లోని ఖాన్‌పూర్ రోడ్ నంబర్ 11, ప్రవిష్టా రోడ్డులో స్థానిక కార్పొరేటర్ సయ్యద్ ముఖద్దర్ హుస్సేన్ అలీతో కలిసి రూ.50 లక్షల యూఐడీఎఫ్ నిధులతో ఆర్‌సీసీ, ఎస్‌డబ్ల్యూజీ పైపులైన్ డ్రైనేజీ, సీసీ ప్యాచ్, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని 66 డివిజన్లలో రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా నగర అభివృద్ధికి రూ.840 కోట్ల నిధులు సమకూర్చామని, త్వరలో పలు ప్రాజెక్టుల పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించాలని, తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. రోడ్లపై పశువులను వదలకుండా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## కేసుల బారిన పడకుండా, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం సులువు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి.

**జయశంకర్ భూపాలపల్లి.** వ్యక్తిగత రాగద్వేషాలు కలిగి ఉండడం, ప్రతీకార చర్యలకు పూనుకోవడం, కేసుల బారిన పడటం వ్యర్థమని, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవడం ఉత్తమమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి తాదూరు మహతి వైష్ణవి తెలిపారు. ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్, కమ్యూనిటీ మీడియేటర్స్ మరియు పారా లీగల్ వాలంటీర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. జడ్జీ మాట్లాడుతూ కేసుల్లో చిక్కి ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం వల్ల జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించాలని, మధ్యవర్తిత్వం ద్వారా కూర్చుని మాట్లాడుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం మంచిదనే విషయాన్ని అందరికి అవగాహనా కల్పించాలని సూచించారు. చిన్న పిల్లల సురక్షిత బాల్యం కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న అవేర్నెస్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని, వారిని పరిరక్షించడం మన బాధ్యత అని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ పొందిన మీడియేటర్స్ పీ.ఆనంద రావు, కనపర్తి కవిత, ఎస్.రవీందర్, మంగళపల్లి రాజ్ కుమార్, ఇందరపు శివకుమార్, ఎల్.విష్ణు, ఏ.రవికుమార్, అంబాలా ఆనందం, రాజమౌళి, రాజ్ కిరణ్, పారా లీగల్ వాలంటీర్లు శ్రీనివాస్, రజని, సందీప్ రాజ్, కిరణ్, అంజయ్య, లక్ష్మి నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ విస్తీర్ణం పెంపుదల, కలప, జంతువుల స్మగ్లింగ్ అరికట్టడమే ధ్యేయం

**మెదక్** శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ , జిల్లా అటవీ సంరక్షణ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి , పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో అడవుల సంరక్షణకు ,పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని, సరిహద్దులను జియో–ట్యాగింగ్ ద్వారా పర్యవేక్షించాలని నిర్ణయించారు.పోడు భూముల సమస్యలు, అక్రమ కలప రవాణా వన్యప్రాణుల వేటను అరికట్టడానికి అటవీ , పోలీస్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.అటవీ సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు, యువతకు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, అటవీ సంరక్షణలో వారిని భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ శాఖ అధికారి జో జి మాట్లాడుతూ..అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అడవుల రక్షణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ ,డిఎస్పీ ప్రసన్న కుమార్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## తుమ్మ చెట్లు.. పిచ్చి మొక్కలతో నిండిన శ్మశానవాటిక ప్రాంగణం

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్మశానవాటిక పరిస్థితి అధ్వానంగా మారిందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. శ్మశానవాటిక ప్రాంగణంలో తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. మృతుల అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబ సభ్యులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రాంగణం పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అత్యవసరమైన శ్మశానవాటికలో పరిశుభ్రత, సౌకర్యవంతమైన నడకదారులు అందుబాటులో ఉండాలి.

## అక్టోబర్ 25-26 వ తేదీన జరిగే ఇందిరాపార్క్ ధర్నాల ను జయప్రదం చేయండి..

**సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరణ**

**జమ్మికుంట,** జమ్మికుంట స్థానిక పట్టణ కేంద్రంలో శనివారం రోజున, సిఐటియు చలో హైదరాబాద్ మల్టీపుల్ డేస్ ధర్నాను జయప్రదం చేయాలని గోడ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని×పిఆర్సి అమలు డీఏ వర్తింప చేయాలని× ప్రతి కార్మికుడికి కనీస వేతనం30,000/- రూపాయల ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని× హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పై డిమాండ్ల పరిష్కార సాధన కోసం వేలాది మంది కార్మికులతో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కుదిస్తూ, ప్రభుత్వ రంగా సంస్థలన్నీ ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు గంపగుత్తగా అమ్మివేస్తూ, భవిష్యత్ తరాలచదువుకున్న పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం అనేది లేకుండా చేసే కుట్రలో భాగంగానే, ప్రభుత్వ రంగ సంస్థలను లేకుండా చేస్తుందని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ఉత్తుత్తి మాటలేనని, కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్నా కాస్త, కుస్తో చిన్న పరిశ్రమలు మధ్యతరగతి పరిశ్రమలు మూతపడుతూ లక్షలాదిమంది కార్మికుల ఉపాధి పోయి రోడ్డున పడుతున్నారని దీనికి నిదర్శనం బిజెపి పాలిత ప్రాంతాల నుండి నిత్యం లక్షలాదిమంది కార్మికులు దక్షిణాది రాష్ట్రాలకు వలస వస్తున్నారని బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటే పొట్ట చేత పట్టుకొని ఇక్కడికి వలసలు రావలసిన అవసరం ఏముందని వలస కార్మికులతో తక్కువ వేతనాలకు పని చేయిస్తూ శ్రమదోపిడి చేస్తుంది యజమాన్యాలని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమనికీ ఆశ, గ్రామపంచాయతీ,మున్సిపల్, అవుట్సోర్సింగ్, స్థానిక సంస్థల ఉద్యోగులు, బీడీ, బిల్డింగ్, ట్రాన్స్పోర్ట్, హమాలి, మధ్యాహ్న భోజనం, అంగన్వాడి, మెడికల్ ఉద్యోగులు, తదితర రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జక్కుల రమేష్ యాదవ్, పుల్ల కర్ణాకర్, సుభాష్, సారంగపాణి పోచయ్య, మదనయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర పనులను వేగవంతం చేయాలి

## దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు

**జయశంకర్ భూపాలపల్లి,** గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరంలో పుష్కరఘాట్ల అభివృద్ధి పనులతో పాటు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి కాళేశ్వరం క్షేత్రంలో పర్యటించిన కమిషనర్ దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టిన అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిర్మాణ పనులను కమిషనర్ ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టి, అవసరమైనంత మంది కార్మికులను నియమించి షిఫ్టుల వారీగా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్షరాభ్యాస మండపం, అద్దాల మండపం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఆలయ పునర్నిర్మాణాన్ని రూపొందించిన ప్రణాళికకు, సంప్రదాయ వాస్తు నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి మార్పులు, వ్యత్యాసాలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంక్రీట్ పనుల్లో వైబ్రేటర్లను వినియోగించాలని, గోనె సంచులు, వరి గడ్డితో తగిన విధంగా వాటర్ క్యూరింగ్ చేపట్టాలని సూచించారు. ప్రతి నిర్మాణ పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి పటిష్ఠంగా పూర్తి చేయాలన్నారు.వచ్చే నెల 4వ తేదీన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం పర్యటనకు రానున్న నేపథ్యంలో అప్పటిలోగా పనుల్లో గణనీయమైన పురోగతి సాధించాలని, నిర్మాణాలు స్పష్టమైన రూపు సంతరించుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పార్కింగ్, వీఐపీ ఘాట్లు తదితర మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలన్నారు. గత పుష్కరాల సందర్భంగా ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరింత పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని సమర్థంగా నియంత్రించేందుకు అవసరమైన ప్రాంతాల్లో వాచ్ టవర్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుష్కరఘాట్లకు ఇరువైపులా ర్యాంపుల నిర్మాణం చేపట్టాలని, గోదావరిలో పుష్కర స్నానాలు ఆచరించే భక్తుల భద్రతకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కాళేశ్వరంలో ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ పర్యటనలో కాటారం సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, దేవాదాయ, నీటిపారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**కరీంనగర్** ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్నిరకాలుగా సిద్ధంగా ఉందని ప్రజలు నీరు,కరెంటు విషయంలో పొదుపు పాటించాలని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ముకరంపురలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎల్నినో కారణంగా అనేక దేశాలు ఇబ్బందులు పడుతున్నాయని ఎన్నో ఏళ్ల తరువాత ఈ విపత్తు ఏర్పడిందని,ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం సూచించిన విధంగా సహకరించాలని కోరారు. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి సమస్య అదేవిధంగా విద్యుత్ కొరత సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున ఈ రెండిటి విషయంలో ప్రజలు పొదుపు పాటించాలని కోరారు.ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల ఏర్పడిన విపత్తు అయితే ప్రతిపక్షాలు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ప్రభుత్వంపై తోసేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నాయని, ఇటువంటి సందర్భాలలో ప్రతి పక్షాలు భాద్యతగా వ్యవహరించాలని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా వైరస్ వ్యాప్తి విషయంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ భాద్యతగా వ్యవహరించలేదా అని ప్రశ్నించారు. ఎల్నినో విపత్తును ఎదుర్కొనేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ,ప్రభుత్వ పెద్దల నిర్ణయమే శిరోధార్యం నామినేటెడ్ పదవుల విషయంలో సుడా చైర్మన్ పదవి గురించి ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు నరేందర్ రెడ్డి సమాధానం చెప్తూ 30 సంవత్సరాలకు పైగా నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో టికెట్ ఆశించి భంగపడ్డా పార్టీ అధిష్ఠానం నిర్ణయం మేరకు ఎవరికి అవకాశం ఇచ్చినా వారితో కలిసి పనిచేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుడా చైర్మన్ గా నాకు అవకాశం కల్పించినందుకు ఎప్పటికీ కృతజ్ఞతభావంతో ఉంటానని సుడా చైర్మన్ గా కూడా ఎంతో నిబద్ధతతో పని చేశానని సుడాకు రెవిన్యూ జనరేట్ చేసి ఆ నిధులతో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఇంకా మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికే రీన్యూవల్ కోసం ప్రయత్నిస్తున్నానని నరేందర్ రెడ్డి పేరొన్నారు. కావాలని కొంతమంది లేనిదాన్ని ఉన్నట్టు చూపించి నాపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి ప్రయత్నాలు మానుకోవాలని ఎవరేమిటో ప్రజలకు తెలుసని నరేందర్ రెడ్డి అన్నారు.

## బి.సి.ఆర్. ట్రస్ట్ మెడికల్ క్యాంపు ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం.

- మూడవ నెల మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు.
- శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత ఐ క్యాంపు.
- ప్రజారోగ్యమే లక్ష్యంగా బి.సి.ఆర్. ట్రస్ట్ సేవలు.. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.

ప్రతి నెల చివరి ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహణ -- ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు.





**భద్రాచలం అక్టోబర్ 25 మన మీ వార్త:** ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను తీసుకెళ్లాలనే లక్ష్యంతో బండారు చంద్రరావు (బి.సి.ఆర్.) ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ చైర్మన్ చల్లగుళ్ళ నాగేశ్వరరావు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య పరీక్షలు, అవసరమైన మందులను తక్కువ ఖర్చుతో అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.
భద్రాచలంలో బి.సి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ నెల మెడికల్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య పరీక్షలు చేయించుకోలేని పేదలకు ఈ తరహా క్యాంపులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు.

**ప్రజారోగ్యమే లక్ష్యంగా బి.సి.ఆర్. ట్రస్ట్ సేవలు. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.**

సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో బండారు చంద్రరావు పేరుతో ఏర్పాటు చేసిన బి.సి.ఆర్. ట్రస్ట్ ప్రజలకు ఉపయోగపడే వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తోందని, సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు.వైద్య ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య పరీక్షలు, మందులు అందించడం ఎంతో అవసరమని,ఈ అవసరాన్ని గుర్తించిన ట్రస్ట్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి నెలా మెడికల్ క్యాంపు నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా మధుమేహం (షుగర్), రక్తపోటు (బీపీ) వంటి సమస్యలతో బాధపడుతున్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం, వైద్యుల సూచనల మేరకు మందులు వాడటం అవసరమని,అయితే ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాల వల్ల కొంతమంది నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోలేకపోతున్నారు. అలాంటి వారికి బి.సి.ఆర్. ట్రస్ట్ నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు ఎంతో ప్రయోజనకరంగా ఉంటోందని అన్నారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య పరీక్షలు అందించడంతో పాటు, అవసరమైన మందులను కూడా అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందని అందులో భాగంగానే కేవలం 100 రూపాయలకే నెలకు సరిపడా బిపి,షుగర్ పేషెంట్లకు మందులు అందిస్తుందని అన్నారు.వైద్య సేవలు కేవలం ఆర్థికంగా స్థోమత ఉన్నవారికే పరిమితం కాకుండా, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే ఆశయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు.

**శరత్ మ్యాక్సివిజన్ సౌజన్యంతో ఉచిత ఐ క్యాంపు..**





బి.సి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత ఐ క్యాంపును కూడా నిర్వహించడం జరిగిందని అన్నారు.కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, ప్రస్తుత కాలంలో కంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని,ముఖ్యంగా వయోవృద్ధులు, మధుమేహంతో బాధపడేవారు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి,కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సలహాలు పొందడం ద్వారా అనేక సమస్యలను నివారించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ నేపథ్యంలో శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత ఐ క్యాంపు నిర్వహించడం ప్రజలకు ఉపయోగకరంగా ఉందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

**ప్రతి నెల చివరి ఆదివారం మెడికల్ క్యాంపు.**

**- బి సి ఆర్ ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు.**

బి.సి.ఆర్. ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రతి నెల చివరి ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఒక నెలకే పరిమితం కాకుండా, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించడం కూడా ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులకు సహకరిస్తున్న వైద్య సిబ్బందికి, శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి నిర్వాహకులకు, సేవా కార్యక్రమాలకు తోడ్పడుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

**సేవా కార్యక్రమాలకు ప్రజల సహకారం అవసరం.**

**కందుకూరి శంకరాచారి వరలక్ష్మిల జ్ఞాపకార్థం అల్పాహారం ఏర్పాటు.**

ఆదివారం జరిగిన మెడికల్ క్యాంపులో షుగర్ పేషెంట్లకు కందుకూరి శంకరాచారి వరలక్ష్మిల జ్ఞాపకార్థం ఎర్రంశెట్టి వెంకట రామారావు అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ వైద్య సేవలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ట్రస్టులు చేపట్టే కార్యక్రమాలు కూడా తోడ్పడతాయని పేర్కొన్నారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ గంటా రాంబాబు అడ్వకేట్ నాగరాజు లు మాట్లాడుతూ బి.సి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మెడికల్ క్యాంపుల ద్వారా మరింత మంది ప్రజలకు ప్రయోజనం చేకూరాలని, ప్రజల సహకారంతో ఈ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని ఆకాంక్షించారు.
ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, సేవాభావంతో బి.సి.ఆర్. ట్రస్ట్ చేపడుతున్న మెడికల్ క్యాంపులు భవిష్యత్తులోనూ కొనసాగుతాయని ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు తెలిపారు.ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మెడికల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ తేజస్విని పాల్గొని వైద్య సేవలు అందించారు. మారుతి నర్సింగ్ స్టాఫ్ తో పాటు మెడికల్ ఆఫీసర్ వీరభద్రం, ఫార్మసిస్టులు మల్లికార్జునరావు, గడ్డం నరహరి పాల్గొన్నారు. ఈ క్యాంపులో ట్రస్ట్ నిర్వాహకులు సున్నం గంగా, ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి.సీతాలక్ష్మి, కొలగాని రమేష్, నాదెళ్ల లీలావతి, జీవనజ్యోతి, 20వ వార్డు మెంబర్ ఇర్ప అనసూయ, నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర, కనక శ్రీ, కోరాడ శ్రీనివాస్, గౌతమి, వై పూర్ణిమ, నాగలక్ష్మి, రామరాజు, దుర్గ, రావడి. అర్చన, రామకృష్ణ, కొరసా రవి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ మార్కెట్లోకి తెలంగాణ రైస్



**హైదరాబాద్ :** తెలంగాణలోని రైతులు పండించిన బియ్యం త్వరలో అమెరికా మార్కెట్‌లోకి అడుగుపెట్టనుంది. హనుమ కొండ జిల్లా ముల్కనూర్ గ్రామానికి చెందిన రైతులు తమ బ్రాండెడ్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ రైతుల సమష్టి కృషికి ప్రతీకగా నిలిచిన ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ఈ దిశగా కీలక అడుగు వేసింది. అమెరికాకు చెందిన హార్వెస్ట్‌లింక్ సహకార సంస్థతో కలిసి అక్కడి మార్కెట్‌లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించింది. తొలి విడతలో 25 టన్నుల బియ్యాన్ని పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు లభిస్తే నెల రోజుల్లో తొలి సరుకు అమెరికాకు చేరే అవకాశం ఉంది.ముల్కనూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయానికి అవసరమైన అనేక సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటం ఈ సహకార సంఘం ప్రత్యేకత. విత్తనాలు, ఎరువుల నుంచి వ్యవసాయ పరికరాలు, పంట రుణాలు, దిగుబడుల నిల్వ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సదుపాయాలను ఈ సంఘం కల్పిస్తోంది. 1956లో కేవలం 373 మంది సభ్యులతో, రూ.2300 వాటా మూలధనంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 7500 మందికి పైగా సభ్యులతో అభివృద్ధి చెందింది. రైతులే సభ్యులుగా, యాజమాన్య భాగస్వాములుగా వ్యవహరిస్తుండటంతో సంస్థ కార్యకలాపాల్లో వారికి ప్రత్యక్ష భాగస్వామ్యం లభిస్తోంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఈ సంఘంలో నిరర్థక ఆస్తులు దాదాపు జీరో స్థాయిలో ఉండగా.. ఉద్యోగుల్లో సుమారు 90 శాతం మంది రైతు కుటుంబాలకు చెందినవారే కావటం విశేషం.గ్రామానికి చెందిన 45 ఏళ్ల రైతు బొల్లంపల్లి కుమారస్వామి కుటుంబం మూడు తరాలుగా ఈ సహకార సంఘంతో అనుబంధం కలిగి ఉంది. మూడు ఎకరాల భూమి ఉన్న ఆయన సంఘం పాలకవర్గంలోనూ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రైతులు దళారులపై ఆధారపడకుండా.. వ్యవసాయ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కారాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. సంఘానికి సొంత గోదాములు ఉండటంతో పంట నాణ్యతను కాపాడుకోవడంతోపాటు, నిల్వ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం ఉందని వివరించారు.పంట సాగుకు ముందే రైతులకు విత్తనాలు అందించడం, పంట చేతికొచ్చిన తర్వాత దిగుబడులను కొనుగోలు చేయడం ఈ సంఘం ప్రధాన సేవల్లో భాగం. కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.200 నుంచి రూ.400 వరకు బోనస్ కూడా అందిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. పంట నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించడం, నిల్వ సదుపాయాలు కల్పించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌కు అందించేందుకు సహకరిస్తోంది. పంట రుణాలను సుమారు 7 శాతం వడ్డీతో, మధ్య, దీర్ఘకాలిక రుణాలను 10 శాతం వడ్డీతో అందిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. రుణాల మంజూరులో ఒకరోజులోనే ప్రక్రియ పూర్తయ్యే సదుపాయం ఉందని కుమారస్వామి తెలిపారు. వ్యవసాయ రుణాలతోపాటు పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకూ ఆర్థిక సహకారం అందుతోందని చెప్పారురైతుల సమష్టి భద్రతకు సహకార వ్యవస్థ మంచి మార్గమని పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలు కొంత ఆర్థిక సాయం అందించినప్పటికీ దీర్ఘకాలిక భరోసా కల్పించడంలో రైతు సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశీయ మార్కెట్లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ వంటి బ్రాండ్లతో బియ్యం విక్రయిస్తున్న ముల్కనూర్ సంఘం ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌పై దృష్టి సారించిందని చెప్పారు. అమెరికాలోని భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజల నుంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తు?నారు. విదేశీ మార్కెట్లలో దేశీయ ధరల కంటే 10 నుంచి 15 శాతం అధిక ధర లభించే అవకాశం ఉందని సంఘం భావిస్తోంది. ఎగుమతులు విజయవంతమైతే ముల్కనూర్ రైతులకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి రావడంతోపాటు, సహకార వ్యవసాయ సంఘానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశం ఉంది